# World Health Day at AIIMS Bibinagar

## పర్యావరణంపై అవగాహన



చెత్తను సేకరించిన ఎయిమ్స్ డాక్టర్లు, విద్యార్థులు,

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎయిమ్స్ మెడికల్ విద్యార్థులు, ప్రొఫెసర్లు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు బీబీనగర్ పట్టణంలో అవగాహన కల్పించారు. పట్టణంలోని పెద్ద చెరువులో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు. అనంతరం పర్యావరణంపై పోస్టర్లు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా పాల్గొన్నారు.

– బీబీనగర్, ఏప్రిల్ 7

## పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత

**బీబీనగర్, న్యూస్‌టుడే:** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి విద్యార్థులు, అధ్యాపకులు గురువారం స్థానిక పెద్దచెరువు చుట్టుపక్కల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. గ్రామపంచాయతీ సమీపంలో పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన అంబులెన్సును వైద్యులతో కలిసి భాటియా ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, డీన్ రాహుల్ నారంగ్, వైద్యులు భూషణ్, శ్యామల, రష్మీ, సర్పంచ్ భాగ్యలక్ష్మి, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.